TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 160 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మే 11, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



# చంద్రబాబు సుడిగాలి ప్రచారాలు



- గన్నవరంలో వర్షాంలోనూ ప్రచారం
- సైకో జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటన

**ఉండి, గన్నవరంలలో పర్యటన**



ఏలూరు/గన్నవరం,మే10(పీపుల్స్ మోటివేషన్) :

ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గర పడడంతో టిడిపి అధినేత చంద్రబాబు ప్రచారం ఉధృతం చేశారు. పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలతో ప్రచారం చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా దుర్మార్గమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసే బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రఘురామకృష్ణరాజును హింసించారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రాన్ని పాలించేది అహంకారి, దోపిడీదారు, సైకో. మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్. మద్యంతో వేల కోట్ల రూపాయలు దోచేశారు.

7

## ఉచిత పథకాలపై సమగ్ర చర్చ జరగాలి

- ఇసి పరిధిలోనే ఎన్నికల విధానాలు ఉండాలి
- అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలి
- ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు పటిష్టంగా జరగాలి

2


## ఎపిలో పలుచోట్ల భారీ వర్షం

- చల్లబడ్డ వాతావరణంతో ప్రజలకు ఊరట

అమరావతి,మే10(పీపుల్స్ మోటివేషన్):



ఏపీలోని పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుంది. వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. అయితే గన్నవరంలో కూడా భారీ వర్షం పడింది. కాగా.. అల్లూరి జిల్లాలోని పాడేరులో కూడా భారీ వర్షం పడుతుంది. అలాగే కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలోని నిడదవోలు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. వర్షం ధాటికి గణపతి సెంటర్, ఎర్నగూడెం రోడ్డు జలమయమైంది. కొద్దిపాటి వర్షానికి మోకాళ్ల లోతులో నిడదవోలు గణపతి సెంటర్ మునిగిపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రహదారులు అన్నీ జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు నెలకొన్నాయి.




## దేశం కోసం బిజెపి గెలవాల్సిందే

6

- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే
- పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం
- కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం
- కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం
- ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ

## పదవులు, డబ్బులు అడిగనట్లు చెప్పగలరా

- బైబిల్‌పై ప్రమాణం చేయగలరా?
- మీ కోసం వేలకిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ఇదా మీ అభిమానం
- సోషల్ మీడియా వేదికగా చెల్లిపైనే ఇంత దుష్ప్రచారమా
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి లక్షణాలు ఇవేనా
- కడపలో మీడియా సమావేశంలో కన్నీరు పెట్టుకున్న షర్మిల

7




## వస్త్ర వ్యాపారి ఇంట్లో దాడులు

- 25కోట్ల నగదు స్వాధీనం

మంగళగిరి, మే10(పీపుల్స్ మోటివేషన్):

పోలింగ్ దగ్గర పడుతున్న వేళ గుంటూరు జిల్లా మంగళగిరిలో ఐటీ శాఖ అధికారులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వస్త్ర, వడ్డీ వ్యాపారి నివాసంలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ దాడిలో సుమారు రూ.25 కోట్ల నగదు, ఇతర విలువైన దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదు అధికార పార్టీకి చెందిన వ్యక్తిదిగా అధికారులు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో వైకాపా నాయకుడు దారా శ్రీనివాసరావు ఇంట్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సిద్ధంగా ఉంచిన రూ.31లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. తిరువూరు 18వ వార్డు వైకాపా కౌన్సిలర్ నీలిమ భర్త శ్రీనివాసరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగదు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు ఏసీపీ ప్రకాశ్‌బాబు తెలిపారు.

## నేనిప్పుడు రాజకీయాల్లో లేను

- పిఠాపురంలో ప్రచారానికి వెళ్లడం లేదు
- పవన్ కళ్యాణ్ వెనక మా ఫ్యామిలీ అంతా ఉంది
- ఎంజిఆర్‌కు లాగే ఎన్టీఆర్‌కు కూడా భారతరత్న రావాలి
- మీడియాతో నటుడు చిరంజీవి

హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):

ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. ఎన్నికలకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉన్న క్రమంలో నేతలంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రమంతా నెలకొన్న రాజకీయ వేడి ఒక ఎత్తైతే, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ వేడి మరో రేంజ్ లో ఉంది. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన పవన్, ఈసారి ఎలా అయినా గెలిచి తీరాలన్న కసితో ఉన్నారు. పవన్ కళ్యాణ్ కు మెగా ఫ్యామిలీ నుండి మాత్రమే కాకుండా టాలీవుడ్ నుండి పెద్ద పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. ఇప్పటికే వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్ వంటి మెగా హీరోలు పిఠాపురంలో పవన్ తరఫున ప్రచారం నిర్వహించగా చిరంజీవి కూడా పవన్ మద్దతుగా వీడియో రిలీజ్ చేశారు. మరో పక్క, అల్లు అర్జున్, నాని వంటి హీరోల కూడా మద్దతు తెలిపారు. ప్రచారానికి చివరి రోజైన 11న చిరంజీవి పిఠాపురంలో ప్రచారం నిర్వహించ నున్నారనే గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. పిఠాపురంలో ప్రచారం అంటూ వస్తున్న వార్తలపై చిరంజీవి స్పందించారు. 11న పిఠాపురం వెళ్లట్లేదని,పవన్ కళ్యాణ్ తరఫున ఎన్నికల

▶ (మిగతా 2వ పేజీలో..)



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అధికార పార్టీ జేబుసంస్థగా ఎన్నికల కమిషన్ !

రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా..లేనప్పుడు మరోలా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను జేబు సంస్థగా మార్చుకుంటున్న తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ప్రస్తుతం మనదేశంలో ఎన్నికల వ్యవస్థ మేడిపండు చందంలా తయారయ్యింది. ఎన్నికల నిర్వహణ అన్నది ఓ ఫార్సులా తయారయ్యింది. డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ ఎన్నికల్లో గెలవ గలుగుతున్నారు. సామాన్యులు, మేధావులు, సమాజంలో పేరు ప్రతిష్టలు ఉన్న వారు ప్రజా ప్రతినిధులుగా గెలవడం సాధ్యం కావడంలేదు. రౌడీలు,గూండాలు,హంతకులు డబ్బులు వెదజల్లుతూ.. ఓట్లను కొనుగోలు చేస్తూ గెలుస్తున్నారు. దీంతో నిరంకుశ ప్రభుత్వం ఏర్పడి..ఈసంస్థ స్వేచ్ఛను,సమగ్రతను దెబ్బతీస్తున్నా యి. ఎన్నికల కమిషన్ అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి. అది పకడ్బందీగా ఎన్నికలను నిర్వహిస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా ఉండాలి. అది నిర్వీర్యం అయితే అధికారంలో ఉన్న పార్టీలు స్వారీ చేస్తాయి. ఎన్నికల సంఘం ఎంత నిజాయితీగా, నిర్భీతిగా, నిరంకుశంగా పనిచేస్తే మన వ్యవస్థ అంత పటిష్ఠంగా ఉండగలుగు తుంది. ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని రెండేళ్ల క్రితమే సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మనం గమనించవచ్చు. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదన్న నిబంధన కూడా ఉండాలి. గతంలో శేషన్ ఒక్కడే ఒంటిచేత్తో ఎన్నికల సంఘాన్ని నడిపారు. ఎన్నికల వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఉన్న చట్టాలతోనే ఆయన నిజాయితీతో ముందుకు సాగారు. దీంతో ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా సాగింది. ఆయన తరవాత అలాంటి ప్రయత్నాలు ఎక్కడా జరగడం లేదు. అంతెందుకు ఇప్పటికీ పటిష్టమైన ఓటరు కార్డు విధానం లేదు. పాన్ కార్డు, ఆధార్ కార్డు పటిష్టంగా ఉన్నప్పుడు ఓటరు కార్డు ఎందుకు ఉండకూడదన్న ఆలోచన ఇసి చేయడం లేదు. ఇటీవల కాలంలో భారత ఎన్నికల కమిషన్ తీసుకున్న కొన్ని చర్యలు, అనుసరించిన వైఖరులు...వివాదాస్పదం అయ్యాయి. స్వేచ్ఛగా,సక్రమంగా ఎన్నికలు నిర్వహించే పర్యవేక్షణ కొరవడింది. నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు. గత కొన్నేళ్ళుగా, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణం గానే ఎన్నికల సంఘం వ్యవహరించడం కనిపిస్తోందన్న విమర్శలు బలపడ్డాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలను అనుసరించి ఎన్నికల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి. స్వతంత్రంగా నడిచే సంస్థలా చేయాలి. ఎవరు కూడా వేలు పెట్టరాకుండా చేయాలి. తప్పుచేస్తే ప్రధాన మంత్రిపై సైతం చర్యలు తీసుకునేంత సత్తా ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశానికి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తుల ఎంపిక అవసరమని కూడా పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థ సరికాదని, కొలీజియం లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజరు రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రారు, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం విధుల పైనా ధర్మాసనం లోతుగానే చర్చించింది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వచ్చాయనుకుందాం. సిఇసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సిఇసి బలహీనంగా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోలేరు కదా అని ధర్మాసనం పేర్కొంది. సిఇసి ఉన్నత స్థానం రాజకీయ ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని కూడా అభిప్రాయపడింది. అంటే స్వతంత్రంగా ఉండాలి. కానీ అలా జరగడం లేదు. సుప్రీం సిజెఐ సభ్యుడిగా ఉండాలన్న సూచనను కేంద్రం పక్కన పెట్టింది. అందువల్ల ఇది పూర్తిగా వ్యవస్థ విచ్ఛిన్నం కిందకే వస్తుందని కూడా గమనించ వచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలనుకుంటోంది. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో తమకు 'యస్' అంటూ తలూపే వ్యక్తినే సిఇసిగా నియమిస్తోంది. అందువల్ల అది స్వతంత్ర సంస్థ ఎలా అవుతుందని గుర్తించాలి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నియామకం కోసం సమ్మిళిత ప్రక్రియ అవసరం. ఈ నియామకం కోసం ఏర్పాటు చేసే కమిటీలో సిజెఐను కూడా సభ్యుడిగా చేర్చాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడినా మోడీ ప్రబుత్వం తిరస్కరించింది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో అనేకచోట్ల నుంచి పుంఖానుపుంఖాలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా చర్యలు మాత్రం కొంతమేరకే తీసుకుంటున్నారు. అందుకే ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు ఇ.సి కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదు. పార్లమెంటుకు లేదా అసెంబ్లీకి సభ్యులుగా వీరిని రాజకీయ పార్టీలు నామినేట్ చేయరాదు. ఇలా కఠిన నిబంధనలతో జవాబుదారీగా ఉండే విధంగా కమిషనర్లను ఎంపిక చేయాల్సి ఉంది. అవినీతిమయంగా ఎన్నికల ప్రక్రియ సాగుతున్న వేళ సంస్కరణలు అవసరమే.

## జీవిత గమ్యాన్ని ఎంచుకోవాలి (ఆధ్యాత్మిక చింతన)

**యాదాద్రి, మే10(పీపుల్స్ మోటివేషన్):**

కష్టాన్ని ఎదుర్కొనే మనోబలం, నష్టాన్ని పూడ్చుకొనే చాకచక్యం మనకు ఉన్నాయి. ప్రకృతి విపత్తులను అంచనావేసే మేధ ఉంది. ఊహించని వైపరీత్యాలకు గురైనా, సంఘటితంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. సహాయం చేసే గుణం, ఆదుకునే హృదయ వైశాల్యం ఉన్నాయి. ఇన్ని ఉన్నా, ఇంత అద్భుతమైన మానవజీవితాన్ని అదృష్టవశాత్తు సొంతం చేసుకున్నా, ఇంకా ఏదో పొందాలన్న కాంక్ష. లేని సమస్యలు సృష్టించుకొని తల్లడిల్లిపోవడం, మానసిక శారీరక సమతౌల్యాన్ని కోల్పోవడం, కోరికలకు దాసోహమనడం, మరీచికల వెంట పరుగులు పెట్టడం, ముఖ్యంగా సంతృప్తికి దూరం కావడం... సర్వ సమర్థ జీవితాన్ని చేజార్చుకోవడమే. మన మార్గాన్ని సుగమం చేసే సనాతన ధర్మాలు, ఆచారాలు, కట్టుబాట్లు, సంస్కృతీ సంప్రదాయాలు, మహర్షుల జ్ఞానమార్గాలున్నాయి. పాత్రలతో, కథలతో సందర్భోచితంగా సందేశాన్నిచ్చే పురాణ వాంగ్మయముంది. ప్రతి దశలోనూ వెలుగుదారి చూపించే గురువులున్నారు. దారితప్పితే, సరిదిద్దే మహనీయుల ప్రవచనాలున్నాయి. ఇవే మన జీవితాన్ని నందనోద్యానవనంలో పారిజాత వృక్షాన్ని చేస్తాయి.

# ఉచిత పథకాలపై సమగ్ర చర్చ జరగాలి

- ఇసి పరిధిలోనే ఎన్నికల విధానాలు ఉండాలి
- అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలి
- ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు పటిష్టంగా జరగాలి

**న్యూఢిల్లీ, మే10(పీపుల్స్ మోటివేషన్):**

రాజకీయ పార్టీల ఉచితహామీలపై గతంలోనే సుప్రీంలో చర్చ జరిగింది. ఇది ఇసి పరిధిలోనే ఉండాలి. ఉచిత హామీలను ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పరిధిలో ఉండాలి. ఒకవేళ ఉచిత పథకాలు ప్రకటిస్తే దానికి ఆర్థికంగా అమలుకు ఉండే అవకాశాలను ప్రతిపాదించాలి. అయితే ఇప్పుడు ఉచిత పథకాలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఒకరిని మించి ఒకరు పోటీపడి ఉచిత హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ మహిళల ఖాతాల్లో లక్ష వేస్తామని అంటోంది. ఎపిలో జగన్ బటన్లు నొక్కాను కాబట్టి నాకే ఓటేయాలని అంటున్నారు. అంతకుమించి అన్నట్లు చంద్రబాబు పథకాలు ప్రకటించారు. ఇవన్నీ ఆర్థికంగా సాధ్యమా లేదా అన్నది ఆలోచించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఇలాంటి హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ కూడా ఉచిత పథకాలతో ఖజానా గుల్ల చేశారు. ఎపిలో జగన్ అప్పులకుప్ప చేశారు. మొత్తంగా ఉచితపథకాలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా కంట్రోల్ చేసేదెవర్న ప్రశ్న వేధిస్తోంది. ఇటీవల రాజకీయ పార్టీలు ఈ దురదృష్టకరమైన ధోరణిని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ఇస్తామంటూ చేసే హామీలు, వాగ్దానాలనేవి తమ పరిధిలోకి రావంటూ ఇ.సి సుప్రీం కోర్టులో గతంలో తన వైఖరి స్పష్టం చేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా కూడా తమ అధికారాలను ఉల్లంఘించి వ్యవహరించడమే అవుతుందని పేర్కొంది. ఎన్నికల నిబంధనా వళిని సవరించాలని ఆలోచిస్తున్నామని, రాజకీయ పార్టీలు చేసే ఎన్నికల వాగ్దానాలు, వాటి ఆర్థిక పర్యవసానాల వివరాలను వెల్లడించే ప్రొఫార్మాను ప్రవేశ పెట్టాలను కుంటున్నామంటూ రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం గతంలో తెలియచేసింది. పైగా, రాజకీయ పార్టీలు తాము ఇచ్చే హామీలను నెరవేర్చేం దుకు అవసరమయ్యే అదనపు వనరులను ఎలా సమీకరిస్తారో కూడా తెలియ చేయాల్సి వుంటుందని పేర్కొంది. ఈ రీతిలో ప్రజలకు రాజకీయపార్టీలు ఇచ్చే హామీల విషయంలో జోక్యం చేసుకోవ మనేది... విజ్ఞతతో కూడి ఉండాలి. ఆర్థికసుస్థిరత అన్నది రాజకీయ పార్టీ విధానాన్ని నియంత్రించే ప్రయత్నమే. ఇటువంటి ఎన్నికల వాగ్దానాలను సమీక్షించాల్సిన పని ఇ.సి కి లేదు. కానీ, ఇటువంటి చర్య తీసుకోవడం ద్వారా, కొద్ది మాసాల క్రితం సుప్రీం కోర్టులో తాను తీసుకున్న వైఖరికి పూర్తి భిన్నంగా, ప్రధాని ఆదేశాలను నెరవేరుస్తున్నారన్న ఆరోపణలను మూటగట్టుకునే రీతిలో ఇ.సి వ్యవహరించింది. ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిపాదించిన ఎన్నికల బాండ్ల పథకానికి వ్యతిరేకంగా ఇ.సి నిర్ద్వంద్వంగా తన వైఖరిని తెలియచేసింది. ఎలాంటి పారదర్శకత లేని ఈ వ్యవస్థ గురించి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఇటువంటి అజ్ఞాత నిధులు, విరాళాలు స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికల నిర్వహణను ఎలా దెబ్బతీస్తాయో తెలియచేసింది. ఇకపోతే ఎన్నికల్లోకి అజ్ఞాతంగా వచ్చిపడే నిధుల ప్రవాహాన్ని ఎలా అడ్డుకోవాలనేది తీవ్రంగా ఆలోచించాలి. రాజకీయ పార్టీలు అందుకునే విరాళాలను బహిర్గతం చేయాలి. రూ. 20 వేలకు పై బడిన విరాళాలకు రాజకీయ పార్టీలు మూలం ప్రకటించాలని చట్టం పేర్కొంటోంది. అయితే, రూ. 2 వేలకు పైబడిన విరాళాలు వచ్చినా వాటిని కూడా ప్రకటించేలా ఈ చట్టాన్ని సవరించాలని గతంలోనే న్యాయశాఖ మంత్రికి ఇ.సి లేఖ రాసింది. రూ. 2 వేల కన్నా తక్కువ మొత్తంలో అజ్ఞాతంగా వచ్చిన విరాళాలపైనా ఆంక్షలు విధించాలని ఇ.సి భావిస్తోంది. పాలక పార్టీకి విధేయంగా వుండడానికి సదా సన్నద్ధంగా వుండే కార్పొరేట్లు, చీకటి వ్యాపారుల నుండి పెద్ద మొత్తంలో నిధులు సమీకరించడమన్నది ఆగిపోవాలి. అలాగే ఇవిఎంలపై ఉన్న అనుమానాలు తొలగి పోవాలి. ఇవిఎంలలో వేసిన ఓటు, వివిప్యాట్లకు సరిపోతుందా లేదా అన్నది తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. ఓటేసిన వారికి ఆ హక్కు ఉంది. కానీ ఎన్నికల సంఘం కూడా దీనికి అంగీకరించే స్థితిలో లేదు. ఇకపోతే గతంలో ఎన్నడూ లేనంతగా ఎన్నికల సంఘం అభాసుపాలవు తోంది. ఇవిఎంలు మొరాయించడం మొదలు, ఓటింగ్ శాతంలలో తేడాలు రావడ, వేసిన ఓట్లకన్నా కౌంటింగ్‌లో ఎక్కువ లెక్కకు రావడం వంటి అంశాలు ఇసి నిజాయితీని శంకించేలా చేస్తున్నాయి. వీవీప్యాట్ల లెక్కింపుపై ఇంతవరకు మార్గదర్శకాలు జారీ చేయలేదు. నిజానికి దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. ఎన్నికల్లో ధన బలం వినియో గాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమల య్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. ఇకపోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు మధ్య తేడా వచ్చింది. అలాగే దాదాపు 25 లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. మొత్తంగా ఇలాంటి అక్రమాలు అవకతవకలు బయట పడుతున్నాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతు అవుతున్న పట్టింపు లేకుండా పోయింది. ఇలా ఉత్పన్నమైన సమస్యలకు అనుమానా లకు ఇసి వద్ద సమాధానం లేదు. వీటికి సమాధానం చెప్పగలిగేలా ఇసి జవాబుదారీగా ఉండేలా చట్టాలు రూపొందించాలి.

# కోడ్ ఉల్లంఘన చర్యలు అంతంతమాత్రమే

- అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ఇసి
- విపక్షాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న ఆరోపణలు

**న్యూఢిల్లీ, మే10(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని తన ఎన్నికల ప్రసంగాలలో అనేక సార్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్య తీసుకోవడంలేదు. హోంమంత్రి, ప్రధానుల విషయంలో ఓ రకంగానూ ఇతరలు విషయంలో మరో రకంగానూ వ్యవహరిస్తోందని ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ ప్రసంగాలపై చర్యలు తీసుకున్న ఇసి 48 గంటలపాటు ప్రచారంలో పాల్గొనకుండా ఇటీవల ఆంక్షలు విధించింది. ఇది స్వాగతించాల్సిందే. అయితే అన్ని పక్షాలకు ఇలాగే జరగాలి. ఇక్కడ అధికార, విపక్షం అన్న తేడా కనిపించరాదు. గతంలో పలు సందర్భాల్లో విపక్షాలు వీటిని ప్రస్తావించాయి. ఈ విషయంపై అనేక మంది ఫిర్యాదు చేసినా, కమిషన్ వీటిని ఏ మాత్రం పట్టించుకోలేదు, చర్య తీసుకోలేదు. నేతల ఎన్నికల ప్రచారం,విద్వేష ప్రసంగాలపై కట్టడి ఉండాలి. ఈ క్రమంలో గతంలో సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను నిలదీయటంతో ఆదిత్యనాథ్, మాయావతి, ఆజంఖాన్, మేనకా గాంధీ వంటి నేతలను రెండు లేదా మూడు రోజుల పాటు ప్రచార ప్రక్రియ నుండి నిషేధించింది. అయితే ప్రధాని నరేంద్ర మోడీపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. కమలం గుర్తున్న మీట నొక్కితే అది సైనికుల్ని నిద్ర లేపుతుందని కూడా గతంలో ఓ మారు ప్రధాని మోడీ చెప్పడం కోడ్ ఉల్లంఘనగానే పరిగణించాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాని పదేపదే ఉల్లంఘించటంపై కమిషన్ నిర్లిప్తతను నిలదీస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు వివరణ ఇవ్వాలని ఆదేశించినా అప్పట్లో ఇసి పెద్దగా స్పందించ లేదు. పైగా ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, లేదా ప్రజా ప్రాతినిధ్య చట్ట ఉల్లంఘన జరగలేదని ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో సైనిక దళాల ప్రస్తావన తీసుకు రావద్దని రాజకీయ పార్టీలకు ఇ.సి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మోడీ తన ఎన్నికల ప్రచార సభల్లో ఇందుకు విరుద్ధంగా సైనిక దళాలను ప్రస్తావిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్న ఫిర్యాదులపై స్పందించేందుకు కమిషన్ ఏకపక్షంగా నిరాకరిస్తూ వస్తోంది. ఇప్పటి వరకూ మూడు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ సోమవారం జరుగబోతోంది. తనకు అందిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యా తీసుకోకుండా ఎన్నికల కమిషన్ మోడీకి స్వేచ్ఛ కల్పించింది. కేంద్రం లోనూ, వివిధ రాష్టాల్లోనూ అధికారంలో వున్న బిజెపి తప్పులపై ఇ.సి నిర్లిప్త ధోరణితో వ్యవహరిస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. భారత ప్రజాస్వామ్య ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోడీకి, అధికార పార్టీకి కొమ్ముకాస్తోందన్న విమర్శలపై ఎలాంటి స్పందనా లేదు. మోడీ, అమిత్‌షా ద్వయం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బాహాటంగా ఉల్లంఘిస్తున్నారని ప్రతిపక్షాలు, మీడియా, ప్రజలు కోడై కూస్తున్నా, ఎన్నికల కమిషన్‌కు చీమ కుట్టినట్టు కూడా లేదు. రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని రాజకీయ పార్టీలను, అభ్యర్థులను హద్దు మీరకుండా కట్టడి చేయాల్సిన ఇసి అధికారంలో ఉన్న వారి ఒత్తిళ్లకు తలొగ్గి పక్షపాతంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలకు, అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఎన్నికల కమిషన్ ఘోరంగా విఫలమైంది. ప్రధాని మోడీకి ఒక నీతి, ఇతరులకు మరో నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్నదని ప్రదాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఆరోపిస్తోంది. భారత్ వంటి అతిపెద్ద దేశంలో అంపైర్ పాత్ర పోషించాల్సిన ఎన్నికల సంఘమే ఉద్దేశపూర్వకంగా పక్షపాతంతో వ్యవహరిస్తున్నదని విపక్షాలు పదేపదే ఆరోనిస్తున్నాయి. మోడీ, షాల ప్రచారం ఎక్కువ స్థానాల్లో జరుపు కోవడానికి వీలు కల్పించడానికే అసాధారణ రీతిలో దాదాపు రెండు నెలల పాటు ఎన్నికల షెడ్యూల్‌ను సాగదీశారన్న విమర్శలకూ సమాధానం లేదు. ప్రతిపక్షాలు ఫిర్యాదు చేస్తే వారాల తరబడి నాన్చి, చివరికి కోడ్ ఉల్లంఘన ఏమీ జరగలేదంటూ తేల్చేస్తుందని ఆరోపిస్తున్నాయి. ప్రతిపక్షాలు ఆధారాలతో సహా ఆరు ఫిర్యాదులు చేస్తే, ఏ ఒక్క కేసులోనూ చర్య తీసుకోలేదు. ఎన్నికల కోడ్ పేరుతో మన రాష్ట్రంలో ఎన్నికల సంఘం అతిగా వ్యవహరించడం వల్ల గత నెల రోజులుగా పాలన ఎలా పడకెక్కినదీ చూస్తున్నాము.

# నేనిప్పుడు రాజకీయాల్లో లేను

▶ (మొదటి పేజీ తరువాయి)

ప్రచారంలో పాల్గొనట్లేదని చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ తన తరఫున ప్రచారం చేయమని కోరలేదని అన్నారు. తాను రాజకీయాలకు అతీతంగా ఉన్నానని అన్నారు. ఎంజీఆర్ కు భారతరత్న వచ్చినప్పుడు ఎన్టీఆర్ కూడా రావటం సముచితం అన్నారు. గురువారం దిల్లీలో జరిగిన కార్యక్రమంలో భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మవిభూషణ్ అందుకున్న సంగతి తెలిసిందే. దిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. నేను రాజకీయాలకు అతీతంగా ఉండాలనుకుంటున్నా. పిఠాపురానికి నేను వెళ్లడం లేదు. మీడియాలో వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. అలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను అక్కడకు రావాలని కళ్యాణ్‌బాబు ఎప్పుడూ కోరుకోలేదు. నా సౌకర్యానికి వదిలేస్తాడు. తను బాగుండాలి. జీవితంలో ఎన్నో సాధించాలి. ఆ విషయంలో తనకు మద్దతుగా ఉన్నానని చెప్పేందుకు వీడియో విడుదల చేశాను. మా తమ్ముడు రాజకీయంగా ఎదగాలని మా కుటుంబ సభ్యులందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం. నేను కూడా ఈ విషయమై అభ్యర్థిస్తున్నా. ప్రభుత్వ తరపు నుంచి చేస్తే అది త్వరగా సాకారమవుతుంది. ఎంజీఆర్‌కి వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు రావడం సముచితం. ఆనందదాయకం అని అన్నారు. ప్రస్తుతం మీరు కాంగ్రెస్‌లోనే ఉన్నారు కదా! అని ప్రశ్నించగా, సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వెళ్లిపోయారు. 45 సంవత్సరాల సుదీర్ఘ సేవను గుర్తించి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డ్ ఇచ్చిందని, తన కృషి , సేవతో పాటు తన అభిమానులు, ప్రేక్షకులు, దర్శక నిర్మాతలు టెక్నిషియన్స్‌కు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. పద్మవిభూషణ్ అవార్డు వెనుక తన ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. ఏ టైమ్‌కు ఏది రావాలంటే అది వస్తుందని.. తాను ఎదురు చూడనని అన్నారు.కాగా మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । మే । 11 । 2024


# చంద్రబాబు గెలుపే మాదిగల లక్ష్యం




- 35 మాదిగ సంఘాలు చంద్రబాబుకే మద్దతుగా ఉన్నాయి
- మాదిగ సంఘాల జె.ఏ.సి రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు

**కర్నూలు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

చంద్రబాబు గెలుపే మాదిగల లక్ష్యమని, 35 మాదిగ సంఘాలు చంద్రబాబుకే మద్దతుగా ఉన్నాయని మాదిగ సంఘాల జె.ఏ.సి రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ స్పష్టం చేశారు.. కర్నూలు పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో మాదిగ సంఘాల నాయకుల తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఎన్నికల ముందు ఎస్.సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చిన జగన్ , అధికారంలోకి వచ్చాక మాట తప్పడాని మండిపడ్డారు.. ఎస్సీలకు చెందిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ ను ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు..మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తే మాదిగల కు రక్షణ లేకుండా పోతుందని హెచ్చరించారు.. ఎస్సి వర్గీకరణ జరగాలన్న , ఎస్సీలకు సంక్షేమ పథకాలు అందాలన్న రాష్ట్రంలో ఎన్. డీ.ఏ కూటమి అధికారంలోకి రావాలన్న వెంకటేశ్వరరావు మాదిగ, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మాదిగల కు బావిషత్తు ఉంటుందన్నారు.. ఈ సమావేశం లో నవ్య చర్మకార రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారావు, బెడ, బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జేమ్స్, ఏ.పి ఎం.ఆర్.పీ.ఎస్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్, విజేయుడు, ప్రకాష్ ,నాగేష్, సుకన్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ బసవేశ్వరుడి 891వ జన్మదిన వేడుకలు





- బసవన్న చిత్రపట్టానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించిన కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో మహాత్మ బసవేశ్వర ఒక్కరు అని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు.. సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త బసవేశ్వరుడి 891 జయంతి సంధర్భంగా కర్నూలు నగరంలోని వీరభద్ర స్వామి ఆలయంలోని బసవేశ్వరుడి చిత్రపట్టానికి వీర శైవ లింగాయత్ సంఘం నాయకులతో కలిసి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు.. ఈ సంధర్బంగా నాగరాజు మాట్లాడుతూ సామాజంలో కుల, వర్ణ, లింగ విబేధాలు లేవని సామాజంలో అందరూ సమానమేనని సుమారు 800 వందల సంవత్సరాల క్రితమే బసవేస్వరుడు చాటి చెప్పారన్నారు..అందుకనే బసవేశ్వరున్ని, బసవన్న, బసవుడు, విశ్వ గురువు అని పిలుస్తారని, సమాజంలో కుల వ్యవస్థను, వర్గ బేధాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని నాగరాజు కొనియాడారు.



# వికలాంగుల హక్కుల హరించిన వైసిపి గద్దె దించుదాం

- మన సంక్షేమాభివృద్ధిని గావించే టిడిపికి ఓటు వేద్దాం.!
- ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్, ఆలూరు యువ నాయకులు గిరి మల్లేశా గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా వికలాంగుల జేఏసీ అధ్యక్షులు బిసి నాగరాజు

**దేవనకొండ, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**



దేవనకొండ పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో "వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ" (జేఏసీ) అధ్యక్షులు మరియు జిల్లా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు మరియు జేఏసీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నియోజకవర్గంలోని వికలాంగులు పాల్గొని టిడిపి పార్టీ కి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కేవలం వికలాంగులకు మూడు వేల పెన్షన్ ఇస్తు, వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను దూరం చేసిందని, తగిన నిధులు కేటాయించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు, కానీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ఆరు వేల పెన్షన్ పెంచుతామని, అలాగే వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను అందిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయిస్తామని తెలిపారని అందుకే ఆయన కు యావత్ వికలాంగుల సమాజం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని పేర్కొన్నారు. అందుకే యావత్ రాష్ట్ర వ్యాప్తంగా అలాగే ఆలూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి లోని భాగస్వాములైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఏ ఒక్క వికలాంగుడి ఓటు చీలకుండా వికలాంగుల ఓటు బ్యాంకు తో గద్దెనెక్కిస్తామని పేర్కొన్నారు, కావున ఆలూరునియోజకవర్గ పరిధిలోని వికలాంగులు తప్పకుండా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున ఎమ్మెల్యే వీరభద్ర గౌడ్ గారికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరభద్ర గౌడ మరియు గిరి మల్లేష్ గౌడ్ కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ.. తప్పకుండా వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని, సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపిన వికలాంగుల సమాజానికి నా భరోసా ఉంటుందని హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ గౌరవాధ్యక్షులు మక్బుల్ భాషా, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయుడు, కోశాధికారి కె ఈరన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి కమతం వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు పాండు, మద్దిలేటి, ఉరుకుందమ్మ, ఎమ్మిగనూరు తాలుకా వికలాంగుల సీనియర్ నాయకులు యు కె ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరు ఎత్తిపోతల పథకానికి కృషి చేస్తాం: ధారా సుధీర్



**నందికొట్కూరు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నందికొట్కూర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్ శుక్రవారం వీపనగండ్ల గ్రామంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం మరియు అభివృద్ధి గురించి క్లుప్తంగా వివరించారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి చేకూరిందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ఎన్నోసార్లు బటన్ నొక్కారని, జగన్మోహన్ రెడ్డి సీఎం కావడానికి ప్రతి ఒక్క పేదవాడు రెండుసార్లు బటన్ నొక్కాలని ఆయన అన్నారు. మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు మీరే తోడుగా నిలబడండి అని చెప్పిన దమ్మున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. అలాగే మే 13 న జరిగే ఎన్నికల్లో తనను నందికొట్కూరు ఎమ్మెల్యే గెలిపిస్తే మిడుతూరు ఎత్తిపోతల పథకానికి 100% కృషి చేస్తానని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు వైసిపి నాయకుడు చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, గ్రామ వైసీపీ సీనియర్ నాయకుడు చంద్రయ్య, రాజయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకుందాం

- కుంకనూరు గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి నాయకులు



**దేవనకొండ, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని కుంకనూరు గ్రామంలో ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు కుంకనూరు టిడిపి నాయకుల ఆధ్వర్యంలోఇంటిట ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది తెలుగుదేశం పార్టీ గెలుపు కొసం తెలుగుదేశం నాయకులు, మరియు ఎన్డీయే కూటమి అయిన జనసేన. బీజేపీ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు క్రమంలో పాల్గొన్నారు కుంకనూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ బాబును మళ్ళీ రప్పిదం బాబు వస్తున్నాడు అంటూ ప్రజలకు ధైర్యాన్ని నింపుతూ మన ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వీర భద్ర గౌడ్ మరియు ఎంపీ అభ్యర్థి పంచ లింగాల నాగరాజు గార్ల గెలుపు కోసం రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలి అని ప్రజలను కోర్యారు అలాగే బాబు వస్తున్నాడు అంటూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది మహిళా శక్తి.ఉచిత బస్సు ప్రయాణం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇచ్చి ప్రతి పట్టా ధార్ పాస్ బుక్ రైతు కు పెట్టుబడి కింద 20,000 ఇస్తారు అని తెలిపారు. మొదటి సంతకం మెగా డీఎస్సీ మరియు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఈ టిడిపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు ఎంపీటీసీలు టిడిపి సీనియర్ నాయకులు సర్పంచులు నందమూరి అభిమానులు టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతి వర్మ, తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కొట్టె మల్లికార్జున డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు







**నరసాపురం, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన త్రిముఖ కూటమి పొత్తు ఏర్పడిన విషయం మనకు అందరికి తెలిసిందే. డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ తాడేపల్లి గూడెం అసెంబ్లీ అభ్యర్థి బోలిశెట్టి శ్రీనివాసరావు అన్నను వారి స్వగృహంలో కలిసి, ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. తదనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి భూపతి వర్మ, తాడేపల్లి గూడెం ఎంఎల్ఏ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం బిజెపి యువ నాయకులుగా కూటమి అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రేయస్సు కోసం, ప్రజా సంక్షేమం కోసం టిడిపి బిజెపి జనసేన పొత్తు ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు అని మీడియాకు తెలిపారు. టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులను గెలిపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని నరసాపురం పార్లమెంట్ మరియు తాడేపల్లి గూడెం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఖచ్చితంగా మే 13 న పోలింగ్ తేదిన ప్రజలు స్పష్టంగా తమ తీర్పును టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా తెలుపుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చాక మాట తప్పిన ,వ్యవస్థల్ని అన్నింటినీ నిర్వీర్యం చేసిన వైఎస్ఆర్ సీపీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంకు సాదరంగా ఆహ్వానించిన తాడేపల్లి గూడెం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోలిశెట్టి శ్రీనివాసరావు అన్నకు, మరియు నరసాపురం పార్లమెంట్, తాడేపల్లి గూడెం అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంకు అన్ని విధాలా సహకరించిన స్థానిక బిజెపి జనసేన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు అందరికీ డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు.

## సచివాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

- **అధికారుల బెదిరింపులే కారణమని ఆందోళన**

**హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణసెక్రటేరియట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ అనుమానాస్పద మరణం నేపథ్యంలో మిగతా ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఎస్ శాంతి కుమారిని కలిసి న్యాయం చేయాలని సెక్రటేరియట్ ఉద్యోగులు కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన సీఎస్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే అసలు రాహుల్ ఎలా మృతి చెందాడని తెలియాల్సిఉంది. మే 7ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ రాణి కుమిదిని పేషీలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ మధ్యాహ్నం 12 గంటలకు అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే గమనించిన తోటి సిబ్బంది అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆయనను సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఆ క్రమంలోనే డబ్బులు ఎక్కువ అవుతాయనే ఉద్దేశంతో రాహుల్‌ని నిమ్స్(నితిపబ) ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. దీంతో రాహుల్(33)కు గుండె శస్త్ర చికిత్స ఆపరేషన్‌తోపాటు డయాలసిస్ చేయగా ఆపరేషన్ సక్సెస్ అయినప్పటికీ 48 గంటల అబ్జర్వేషన్ తర్వాత గత రాత్రి 9 గంటలకు మరణించారు. ఈ నేపథ్యంలో రాణి కుమిదిని రాహుల్‌ను సీరియస్ గా మందలించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఆయన మృతి నేపథ్యంలో అతని కుటుంబానికి న్యాయం చేయాలని తోటి సిబ్బంది సీఎస్‌ను కోరారు. హైదరాబాద్ పురాణ పుల్‌కు చెందిన రాహుల్ గత 11 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.

# ఫ్యాన్ కి ఓటు వేస్తే మన ఆస్తులు కోల్పోయి ఈ ఫ్యాన్‌కే ఉరి వేసుకోవాలి





- **ఎన్నికల్లో ఓడిపోతానని జగన్ కి అర్థమైంది, తట్టా, బుట్ట సర్దుకుంటున్నాడు**
- **లండన్ వెళ్లేందుకు సిబిఐ కోర్టును జగన్ అనుమతి కోరాడు**
- **జగన్ ఇంక లండన్ కే పరిమితమవుతాడు**
- **టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు పెట్టి సమస్యలు పరిష్కరిస్తాం**
- **టీడీపీ ప్రభుత్వం లోనే ప్రజల ఆస్తులు సురక్షితంగా ఉంటాయి**
- **కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు,**
- **కోడుమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి**

**కర్నూలు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కి అర్థమైందని, అందుకే తట్టా, బుట్ట సర్దుకుంటున్నాడని కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని మామిదలపాడు, మెరుగుదొడ్డి, పులకుర్తి గ్రామాల్లో కోడుమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరితో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ పోలింగ్ తర్వాత లండన్ వెళ్లేందుకు సి.బి.ఐ కోర్టును జగన్ అనుమతి కోరాడని, ఎన్నికల తరువాత ఇక ఆయన లండన్ కే పరిమితమవుతారన్నారు.. ల్యాండ్ యాక్ట్ పేరు ప్రజల ఆస్తులను కాజేసేందుకు జగన్ పన్నాగం పన్నాడని, పొరపాటున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే మన ఆస్తులను కోల్పోయి ఆ ఫ్యాన్ కే ఉరి వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.. మన ఆస్తులు మన దగ్గరే సురక్షితంగా ఉండాలన్న , రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.. ఇక వైసీపీ అవినీతి పాలనలో కర్నూలు జిల్లాలోని గ్రామాలు కనీస మౌలిక సదుపాయాల కు నోచుకోక అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి, తాను ఎం.పి గా గెలిచిన తరవాత గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



# కష్టమొస్తే అండగా నిలబడే టి.జి భరత్‌ను గెలిపించండి






- **ఓ ముస్లిం సోదరా నీ గమ్యం ఎటు పేరుతో కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత బి.ఆర్ సిరాజ్**
- **వేలాదిగా హాజరైన ముస్లింలు**

**కర్నూలు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వమని ప్రముఖ వ్యాఖ్యాత బి.ఆర్ సిరాజ్ అన్నారు. కులం, మతం చూసి ఓటు వేయడం మూర?త్వమని ఆయన ముస్లిం సోదరులతో చెప్పారు. గురువారం రాత్రి కర్నూలు నగరం పాతబస్తిలోని జమ్మిచెట్టు వద్ద ఓ ముస్లిం సోదరా నీ గమ్యం ఎటు అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ కర్నూలు ప్రజలకు కష్టాలు వస్తే నేనున్నానంటూ ఆదుకునే మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి టి.జి భరత్ అన్నారు. కష్టాల్లో తోడుగా ఉండి మంచి సమాజాన్ని నిర్మించే సరైన వ్యక్తిని ప్రజలు ఎన్నుకోవాలన్నారు. బీజేపీ సాకు చూపుతూ టి.జి భరత్‌కు ఓటు వేయొద్దంటూ వైసీపీ నేతలు ప్రచారం చేయడం తప్పన్నారు. తాను ఇప్పటిదాకా ఎంతో మంది వైసీపీ అభ్యర్థుల తరుపున సభల్లో పాల్గొన్నట్లు చెప్పారు. అయితే మొట్టమొదటిసారి టిడిపి అభ్యర్థి టి.జి భరత్ తరుపున మాట్లాడేందుకు వచ్చినట్లు చెప్పారు. తనను ఈ కార్యక్రమానికి రావొద్దంటూ ఎంతో మంది బెదిరింపు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు పెట్టారన్నారు. తాను ఎంచుకున్న వ్యక్తి సరైన వ్యక్తి కావడంతోనే ధైర్యంగా అడుగేసి కర్నూలుకు వచ్చినట్లు సిరాజ్ పేర్కొన్నారు. టి.జి కుటుంబం ఎప్పుడూ ముస్లింలను శత్రువులుగా భావించలేదన్నారు. ఒక్క ముస్లిం కుటుంబానికి కూడా కీడు తలపెట్టలేదన్నారు. ఎమ్మెల్యేగా టిజి భరత్ గెలిచిన తర్వాత ముస్లింలకు అన్యాయం జరిగితే నేరుగా తనకు ఫోన్ చేయండని ఆయన ముస్లింలకు చెప్పారు. మంచి చేసేందుకు రాజకీయాల్లో ఉన్న టి.జి భరత్‌ను గెలిపించాలని ఆయన ముస్లిం సోదర, సోదరీ మణులను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్లపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజలు వీటిని నమ్మొద్దని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఐదేళ్ల జీవితం బాగుండాలంటే తనలాంటి సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, బూత్ ఇంచార్జీలు, భారీగా ప్రజలు పాల్గొన్నారు.

# జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి మంకె వెంకటేశ్వర్లు

**పత్తికొండ, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి మంకె వెంకటేశ్వర్లు శుక్రవారం మండలంలోని చందోలి, చక్రాల, పుచ్చకాయల మాడ, హెూసూర్, తుగ్గలి, మండలం నునుస రాళ్ల, మద్దికేర మండలం బురుజుల గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపించినట్లయితే పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంకె వెంకటేశ్వర్లువిజిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బన్న, శివలింగడు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । మే । 11 । 2024



# ప్రజలందరి ఆదాయం పెంచుతా : టీజీ భరత్









- శ్రీనివాసా క్లాత్ మార్కెట్, షరాఫ్ బజార్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర

**కర్నూలు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రజలందరి ఆదాయం పెంచుతానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని శ్రీనివాసా క్లాత్ మార్కెట్, షరాఫ్ బజార్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో ఆయన కుమారుడు టిజి విభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ ప్రతి దుకాణానికి వెళ్లి వ్యాపారులను కలిసి తనకు ఓటు వేయాలని కోరారు. ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోతోపాటు బ్యాలెట్ పేపర్ అందించారు. ఎమె మ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గడిచిన పదేళ్లలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నానని.. ఒక్క అవకాశం ఇస్తే కర్నూలు రూపు రేఖలే మార్చేస్తానని అన్నారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఒక్క పరిశ్రమ వచ్చినా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని.. అన్ని రంగాలు అభివృద్ధిలో ముందుకు వెళతాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే తనను గెలిపిస్తే.. సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి చేస్తానన్నారు. ఐదేళ్లలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. చెప్పుకొదగ్గ పరిశ్రమలు ఏవీ రాష్ట్రానికి రాలేదన్నారు. ఎల్లుండి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి వైఎస్ జగన్





- కేసి కెనాల్ రైతులకు నీరు లేకుండా చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదే
- శబరి, ఫరూక్ ల విజయం తథ్యం
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పిచ్చితుగ్లక్ ను తలపిస్తోందని, కేసి కెనాల్ క్రింద రైతులు పంట సాగుచేసుకుంటే సాగునీరు ఇవ్వలేమని నంద్యాల జిల్లా కలెక్టర్ ద్వారా నోటీసులు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని , రాయలసీమకు సాగు, తాగు నీరు అందించలేని ద్రోహి జగన్ అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరిని, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాయలసీమ వెనుకబడిందని, శాశ్వత కరువు నివాం ణకు, వలసలు ఆపేందుకు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు జగన్ ఒక్క రూపాయ నిధులు కేటాయించలేదని, 365 జీవో తెచ్చి నిర్మాణంలో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల గొంతు కోశాదని బైరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం రాయలసీమకు అన్యాయం జరిగిందని, విడిపోతూ బళ్లారి జిల్లా, తుంగభద్ర డ్యామ్ పోగొట్టుకున్న రాయలసీమ తెలంగాణతో విడిపోతూ మరో 100 ఏళ్ల అభివృద్ధి వెనక్కు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో రాయలసీమకు కేంద్రం ఇచ్చిన హామీలు జగన్ ఒక్కసారైనా ఢిల్లీలో అడిగారా అని బైరెడ్డి ప్రశ్నించారు. మంజూరైన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు జగన్ ప్రభుత్వం చేపట్టలేదని, కేసి కెనాల్ ఆయకట్టుకు ఆయువుపట్టు గుండ్రేవుల ప్రాజెక్టు అన్నారు. ఎండకాలంలో కుందూనది పరివాహక ప్రాంతంలో పశువులు నీరు తాగేందుకు ఉపయోగపడే అలగనూరు రిజర్వాయర్ కుంగి ఇదేళ్లయిన జగన్ ప్రభుత్వం కనీసం మరమ్మత్తులు కూడా చేయలేదని, కరువుతో అల్లాడుతున్న రాయలసీమకు ఎగువ భాగమైన తుంగభద్ర నదికి ఎగువన కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు అక్రమంగా నిర్మాణం చేస్తున్నా జగన్ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదని, సంగమేశ్వరం వద్ద కృష్ణానదిపై రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కేంద్రం ఐ కానిక్ (తీగల వంతెన) బ్రిడ్జి మంజూరు చేసిందని, ఈ తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని ఢిల్లీ వరకు మన రైతులు పోరాడితే జగన్ కేంద్రం దృష్టికి తీసుకొని పోలేదని బైరెడ్డి నిలాదీసారు. కేసి కెనాల్ క్రింద కర్నూలు, కడప జిల్లాల పరిధిలో సుమారు 2.50 లక్షల ఎకరాలకు రెండు, మూడు పంటలకు సాగునీరు అందేదని, మా సొంతూరు ముచ్చుమర్రి, మీ యాళ్లూరు గ్రామాల్లో రైతులు గతంలో గొప్పగా బ్రతుకుతూ సత్రాల్లో ఉంటున్న సాధువులకు అన్నదానం చేసేవారని, సాగునీరులేక పంట పండక రైతులకే దిక్కులేకుండా పోయిందని వివరించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, మన ప్రాంత సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని బైరెడ్డి కోరారు. నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాయలసీమ పక్ష్యపాతి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అని, రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాలకోసం పాదయాత్రలు, బస్సు యాత్ర, ట్రాక్టర్, ఎద్దుల బండ్లతో ఎన్నో వినూత్న పోరాటాలు బైరెడ్డి చేశారని, ఆయన కూతురు మన నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి పోటీ చేస్తున్నారని, ఆమెను, నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం టీడీపీ నాయకులు బాలీశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్ కేసు'లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

## నాగసానిపల్లి గ్రామంలో మద్యం పట్టివేత



**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని నాగసాని పల్లి గ్రామంలో మధ్యాహ్నం అందాజ మూడు గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు నాగసానిపల్లి గ్రామంలోని గొల్లవాని విష్ణువర్ధన్ తండ్రి పేరు వెంకటస్వామి యొక్క కిరణా షాప్ లో రైడ్ చేయగా నాలుగు కాటన్ల బీర్లు లభించినవి మొత్తం 31.2 లీటర్ల బీర్లు వీటి విలువ అందాజా 7800/- వరకు ఉంటుంది. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## నేను మీ బిడ్డను ఒక్క అవకాశం ఇవ్వండి


- బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పర్యటించి నేను మీ అల్లంపూర్ బిడ్డను నాకు ఒకసారి అవకాశం ఇవ్వండని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను గొప్ప గొప్ప హొదాల కోసం రాజకీయాల్లోకి రాలేదని,నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రాంతంలో నిరక్షరాస్యుల సంఖ్య ఎక్కువగా ఉందని,తాను గెలిచిన తర్వాత నిరక్షరాస్యత సంఖ్య తగ్గిస్తానని,కేంద్రంతో కొట్లాడి మరి నిధులను తీసుకొస్తానని,గతంలో గురుకులాలను ఏ విధంగా అయితే అభివృద్ధి చేశానో ఆ విధంగా ఈ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, తాను ఎంపీ అయితే ప్రజలంతా ఎంపీ అవుతారని అందుకే తనను నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఈ రెండు రోజులు బాగా కష్టించి పనిచేయాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి పృధ్విరాజ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, పిఎసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు, బిఆర్ఎస్ కార్యకర్తలు గౌడ్ నాయక్, జలీల్, నరేష్ నాయుడు, కృష్ణయ్య మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠం శివప్రసాద్‌ని పరామర్శించిన యువనేత గిరిమల్లేష్ గౌడ్



**ఆలూరు, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత గిరిమల్లేశ్ గౌడ్ ఆలూరు తాలూకా టీడీపీ మాజీ ఇంచార్జి శివప్రసాద్ ని పరామర్శించారు. ముక్యంగా ఎండవేడిమికి వడదెబ్బకు గురై ఆలూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయనను అక్కడకువెళ్లి వారిని పరామర్శించారు. గిరిమల్లేశ్ గౌడ్‌తో పాటు అక్కడకు వెళ్లినవారిలో ఆలూరు పట్టణ నాయకులు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే ఆలూరు తాలూకా వివిధ మండలాలకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ ఉన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ దుష్ప్రచారం

**హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీమంత్రి కృష్ణాయాదవ్‌లు ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దు చేయడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, వాటిని ప్రజలే తిప్పి కొడతారని వారన్నారు. శుక్రవారం బర్కత్‌పుర లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పల్లె పల్లెలో హోరెత్తుతున్న వైసిపి ఎన్నికల ప్రచారం





- వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను మరువలేమంటున్న ప్రజలు
- టిడిపి నాయకులను నమ్మి ఓటు వేస్తే దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్టే

దేవనకొండ, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-

ఆలూరు నియోజకవర్గం కుంకనూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురువేస్తామని ప్రజానీకం ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ ప్రవేశపెట్టిన పథకాలే కారణమని ప్రజల్లో ఎంతో ఆదరణ తీసుకొచ్చాయన్నారు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన విరుపాక్షి ను, అదేవిధంగా ఎంపీ అభ్యర్థి అయిన బివై రామయ్య ను గెలిపించి అసెంబ్లీకి పార్లమెంటుకి పంపించవలసిందిగా ఓటర్లను విజ్ఞప్తి చేశారు. టీడీపి పార్టీ నాయకులు ఇచ్చిన హామీలు ఏవీ కూడా సాధ్యం కానివి అన్నారు జగన్ హయాంలో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి అంటే ఏంటో చూపించి పల్లె పల్లెకు రోడ్లు వేయించారు చాలా గ్రామాలలో తాగునీటి సమస్యను కూడా పరిష్కరించారు. మళ్లీ అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హోరెత్తుతున్న ప్రచారం



దేవనకొండ, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-

ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగురువేస్తామని....తెదేపా ఉపసర్పంచ్ సుభాన్ ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. కూటమి అభ్యర్థులైన వీరభద్ర గౌడ్ ను, అదేవిధంగా ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజును గెలిపించి అసెంబ్లీకి పార్లమెంటుకి పంపించవలసిందిగా ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. జగన్ హయాంలో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే పట్టణంను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలమ రేంజిలో చిరుత పులులు ఎలుగు బంటిల సంచారం

- సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు ప్రయాణం వాయిదా వేసుకోండి
- రేంజ్ అధికారి ఈశ్వరయ్య

నంద్యాల/రుద్రవరం, మే 10 (పీపుల్స్ మోటివేషన్):-




చలమ రేంజి లో ఉన్న నంద్యాల, గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న అభయారణ్యంలో సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు ప్రయాణం వాయిదా వేసుకోవాలని చలమరేంజ్ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నాగర్జున శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ లో పెద్ద పులుల అభయరన్యం నంద్యాల గిద్దలూరు రహదారిలో అంకిరెడ్డి చెరువు నుండి ప్రకాశం జిల్లా సరిహద్దు వరకు చలమ రేంజ్ పరిధిలో చిరుతపులులు మరియు ఎలుగుబంటి ల సంచారం ఎక్కువగా ఉందన్నారు. ఎక్కువగా ద్విచక్ర వాహనదారులపై చిరుత పులులు, ఎలుగుబంటి లు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. కావున ఈ రహదారిలో ప్రయాణం చేసే వాహనదారులు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిందిగా కోరారు.

## మండు వేసవి నుంచి దేశప్రజలకు ఉపశమనం

- పలు రాష్ట్రాల్లో తగ్గిన వడగాలులు
- తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల వర్షాలు

న్యూఢిల్లీ, మే10(పీపుల్స్ మోటివేషన్):



మండు వేసవి నుంచి దేశప్రజలకు ఉపశమనం లభిస్తుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. 2 రాష్ట్రాల్లో మినహా.. దేశమంతా హీట్ వేవ్ కాస్త తగ్గుముఖం పడుతుందని వెల్లడించారు. బంగాళాఖాతం నుంచి తేమ పెరగడంతో.. ఉరుములు, మెరుపులతో కూడిన చిరుజల్లులు పడతాయని అంచనా వేసింది. వడగాలుల కాలం దాదాపు ముగిసినట్లేనని, ఇక కొన్ని రాష్ట్రాల్లో వడగాల్పులు వీస్తాయని తెలిపింది. పశ్చిమ రాజస్థాన్, కేరళ మినహా దేశమంతా వేడిగాలులు తగ్గుతాయని ఐఎండీ శాస్త్రవేత్త సోమా సేన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు చెప్పారు. హీట్ వేవ్ తగ్గినప్పటికీ.. వర్షాలు అధికంగా ఉంటాయో లేదో అన్నది ఇప్పుడే చెప్పలేమన్నారు. కొండ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలలో మాత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవవచ్చని తెలిపారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్ లతో పాటు.. అస్సాం, మేఘాలయ సమీప రాష్ట్రాల్లోనూ పిడుగులతో కూడిన వర్షాలు పడొచ్చని చెప్పారు. తెలంగాణలో 2 రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎపిలో శుక్రవారం పలు జిల్లాల్లో జోరువాన కురిసింది.

# దేశం కోసం బిజెపి గెలవాల్సిందే

- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే
- పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం
- కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం
- కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం
- ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ

హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):

నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? 'అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్ధాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్ధాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4 వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు?' అని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ?భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన.. అహింస అత్యున్నత మతం. భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచన అంటే? అహింసో పరమ ధర్మం: ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా, బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఆప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్ఛామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు. అంతేకాదు, ఇవి శ్రీరాముడి మాటలు మాత్రమే కాదు, ఈ రోజు భారతదేశం ఈ ఆలోచన కేవలం నమ్మకాలకే పరిమితం కాలేదు. ఈ భారతదేశపు ఆలోచనే నేటి భారతదేశానికి గుర్తింపు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ భారతదేశం ఆలోచన నేడు భారతదేశం వాయిస్ అన్నారు. మరి అందుకే ఈరోజు ఐడియా ఆఫ్ ఇండియా అంటే అంతర్జాతీయ యోగా దినోత్సవం. భారతదేశం ఆలోచన అంటే ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు. భారతదేశం ఆలోచన అంటే ప్రపంచానికి ఒక సూర్యుడు ఒక భూమి ఒక గ్రిడ్ ఆలోచన, ఐడియా ఆఫ్ ఇండియా అంటే చంద్రునిపై శివశక్తి పాయింట్, ఐడియా ఆఫ్ ఇండియా మదర్ ఆఫ్ డెమోక్రసీ, భారతదేశం ఆలోచన అంటే.. అందరికీ న్యాయం, ఎవరికీ శాంతి భద్రతలు, భారతదేశం ఆలోచనకు వ్యతిరేకంగా మనకు ఈ ప్రేరణ లభించిన శ్రీరాముని ఆరాధనను వద్దంటుంది. అంతేకాదు, అటు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్‌లాగే.. కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తోందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ హామీలు మరిచి.. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఢిల్లీలో సైతం చర్చ జరుగుతుందన్నారు. వీటన్నింటికి సమాధానం చెప్పే సమయం దగ్గరకు వచ్చిందన్నారు. వారసత్వ రాజకీయాలే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. గతంలో బాంబు పేళుళ్లు జరిగేవి.. ఇప్పుడు జరుగుతున్నాయా? అన్ని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఢిల్లీలో బలమైన ప్రభుత్వం వచ్చే పేళ్లు ఆగిపోయాయి. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే అన్నారు. మీ సంపదను లాక్కునేవారు కావాలా? సంపదను పెంచేవారు కావాలా? తేల్చుకోవాలని మోదీ సూచించారు. ఈ సభా వేదికపై కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

**ఎదురుకాల్పుల్లో అయిదుగురు మావోయిస్టులు మృతి**

**రాయ్‌పుర్, మే10(పీపుల్స్ మోటివేషన్):**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో అయిదుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు శుక్రవారం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలోనే ఇరుపక్షాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనా స్థలం నుంచి అయిదుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, భద్రత సిబ్బంది సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. స్థానికంగా గాలింపు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఇదిలాఉండగా.. గత నెల 16న కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద ఎదురుకాల్పుల ఘటన ఇది. అనంతరం ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించారు. ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. గత కొన్ని నెలలుగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది..ఏప్రిల్ 16న రాష్ట్రంలోని కంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులు చనిపోయారు. లొంగి పోవాలని, పునరావాసం కల్పిస్తమని ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తితో కొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు.

# తుది అంకానికి చేరుకున్న ఎన్నికల రణం

- **నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం**
- **కాంగ్రెస్, బిజెపి అగ్రనేతల రాకతో వేడెక్కిన వాతావరణం**
- **ఓవైపు ప్రధాని మోడీ..మరోవైపు మల్లికార్జున ఖర్గేల ప్రచారం**

**హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరింది. శనివారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. జాతీయ స్థాయి అగ్రనేతలకు తెలంగాణ కేరాఫ్ గా మారింది. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోడీ నారాయణపేట, హైదరాబాద్ బహిరంగ సభల్లో మాట్లాడారు. మల్లికార్జున ఖర్గే భువనగిరిలో భాగంగా నకిరేకల్‌లో నిర్వహించే సభలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ప్రచారం చేసారు. గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్ నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసందే. భువనగిరి సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. సరూర్ నగర్ సభ అనంతరం రాహుల్ గాంధీ సిటీ బస్సు ఎక్కి ఉచిత ప్రయాణంపై మహిళలతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. దాదాపు సగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బీజేపీ ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజార్టీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రల చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. సిద్ధిపేటలో సభతో కేసీఆర్ బస్సు యాత్రలు ముగియనున్నాయి. కాంగ్రెస్ టార్గెట్ గా విమర్శలు చేస్తూనే బీజేపీపైనా అస్త్రాలు సంధిస్తున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆగస్టు 15 నాటికి రూ. 2లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సీఎం చెబుతుండటంతో సాధ్యం కాదంటూ బీఆర్ఎస్ సవాళ్లు విసురుతోంది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకా వెళ్లింది. హరీశ్ రావ్ రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. జనజాతర సభలకు హాజరవుతూ బీజేపీని లక్ష్యం చేసుకొని విమర్శలు చేస్తున్నారు. శుక్రవరాం పాలమూరు సభలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చిందేమీ లేదని చెబుతున్నారు. గాడిద గుడ్డును ప్రతి సభలో ప్రదర్శిస్తూ.. బీజేపీ ఏమీ ఇవ్వలేదన్న మెస్సేజ్ ఇస్తున్నారు. లోక్ సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందనే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండాగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్ కు బయల్దేరిన మోదీ, షా, నడ్డా, రాజ్ నాథ్.. రేవంత్ తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు ఎజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దు కావని సాక్షాత్తూ ప్రధాని మోదీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్? షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. రాహుల్ గాంధీ ఏకంగా భారత రాజ్యంగం పుస్తకాన్నే సభల్లో ప్రదర్శిస్తూ.. అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇస్తున్నారు. అధికారంలోకి రాగానే కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇస్తున్నారు. ఏది ఏమైనా రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు పన్నుతున్నదంటూ రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చిన ఎజెండా ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మొత్తంగా కాంగ్రెస్, బిజెపి నేతలు పోటాపోటీగా తెలంగాణపై దృష్టి కేంద్రీకరించారు. శనివారం ప్రియాం కూడా రానున్నట్లు సమాచారం.

# పదవులు, డబ్బులు అడిగనట్లు చెప్పగలరా

- **బైబిల్‌పై ప్రమాణం చేయగలరా?**
- **మీ కోసం వేలకిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ఇదా మీ అభిమానం**
- **సోషల్ మీడియా వేదికగా చెల్లిపైనే ఇంత దుష్ప్రచారమా**
- **వైఎస్ రాజశేఖర్ రెడ్డి లక్షణాలు ఇవేనా**
- **కడపలో మీడియా సమావేశంలో కన్నీరు పెట్టుకున్న షర్మిల**

**కడప, మే10(పీపుల్స్ మోటివేషన్):**

నేను ఏనాడైనా పదవి కోసం మీ వద్ద చేయా చాచానా..డబ్బులు కోసం అడిగానా అంటూ.. తాను అడిగిన ప్రశ్నలకు సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిల డిమాండ్ చేశారు. తననపై ఎందుకీ దుష్ప్రచారం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటతడి పెట్టుకున్నారు. 'రాజకీయ కాంక్షతోనే కడపలో పోటీ చేస్తున్నానని జగన్ అంటున్నారు. నన్ను రాజకీయాల్లోకి తెచ్చింది జగనన్న కాదా? జైల్లో ఉన్నప్పుడు నన్ను పాదయాత్ర చేయమన్నది మీరు కాదా? నా భర్త, పిల్లల్ని వదిలేసి వేల కిలెమీటర్ల మేర పాదయాత్ర చేశా. మీ భవిష్యత్ కోసం నా కాలికి గాయమైనా వెనక్కి తగ్గలేదు. పాదయాత్ర సమయంలో వైకాపా అంతా నా చుట్టే తిరిగింది. నాకే రాజకీయ కాంక్ష ఉంటే వైకాపాను నేను హైజాక్ చేసేదాన్ని కాదా? మీ నుంచి పైసా సాయం కోరినట్టయినా నిరూపించగలరా? మీరు వైఎస్ఆర్ కొడుకునని ఎందుకు మర్చిపోతున్నారు? ప్రపంచంలో రాజకీయ విబేధాలు ఉన్నవాళు చాలా మంది ఒకే కుటుంబంలో ఉన్నారు. వేర్వేరు పార్టీలో ఉండి ఒకే కుటుంబంలో కొనసాగుతున్నవారు చాలా మంది ఉన్నారు' అని షర్మిల ఇటీవల జగన్ ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఆనాడు ప్రతి సభలో, ప్రతి అడుగులో జగన్ కోసం కాలికి బలపం కట్టుకొని నేను తిరగలేదా? ఇన్ని త్యాగాలు చేసినా నాకు రాజకీయ కాంక్ష ఉందంటున్నారే.. అదే ఉంటే నేను పొందాలనుకున్న పదవి మీ పార్టీలో మొండిగానైనా పొందగలను. వివేకానందరెడ్డి లాంటి వారు నాకు అండగా నిలబడ్డారు.. నన్ను ఎంపీగా చేయాలని ప్రయత్నించిన ఎంతో మంది మీ పార్టీలోనే ఉన్నారు. అందరి అండ చూసుకొని ఏ రోజైనా అలా వ్యవహరించానా? నాకు రాజకీయ కాంక్ష గానీ, డబ్బు కాంక్ష గానీ ఉందని మీ మనస్సాక్షిలో మీరు నిజంగానే నమ్ముతున్నారా? మీరు సీఎం అయ్యేంత వరకు అన్న కోసమని, రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పాలన మీరు మళ్లీ తీసుకొస్తారని నమ్మి నేను మీకోసం ఎంతో చేసిన విషయం వాస్తవం కాదా? మనిద్దరం నమ్మే బైబిల్ మీద ఒట్టేసి నేను చెప్పగలను.. నాకు రాజకీయ కాంక్ష గానీ, డబ్బు కాంక్షగానీ, మిమ్మల్ని పదవి అడగకుండా మీ కోసం నిస్వార్థంగా పనిచేశానని నేను ప్రమాణం చేయగలను. మిమ్మల్ని పదవి అడిగానని మీరు అదే బైబిల్‌పై ప్రమాణం చేయగలరా? నాకు రాజకీయ కాంక్ష ఉందని, డబ్బు కాంక్ష ఉందని గానీ రుజువు చేయగలరా? అని ప్రశ్నించారు. అసలు మనిషిని, మనిషి మంచితనాన్ని గుర్తించడం రాజశేఖర్ రెడ్డి నుంచి మీకు ఎందుకు రాలేదు? ఏదైనా ఒక లావాదేవీ కోసం, లాభం కోసం ఆలోచన చేసే మనిషి కాదు ఆయన. అలాంటి వ్యక్తి బిడ్డని నేను. ఆయన హృదయానికి దగ్గరగా, ఆయన మాటలు వింటూ హృదయంలో హృదయంలా పెరిగాను. ఆయన ఆశయాల కోసం ఆ రకంగానే మీకు సహాయపడాలని నేను నిస్వార్థంగా త్యాగం చేశాను' అంటూ షర్మిల కన్నీరు పెట్టుకున్నారు. జగన్ సోషల్ మీడియా ద్వారా నాపై దారుణంగా దుష్ప్రచారం చేస్తున్నారు. రాజన్న బిడ్డనన్న ఇంగితం లేకుండా నాపై, నా పుట్టుకపై రాక్షస సైన్యంతో ప్రచారం చేయిస్తున్నారు. నాపై వికృతంగా ప్రచారం చేయించినందుకు జగన్ చరిత్రలో నిలిచిపోతారు. మీ కోసం త్యాగం చేసిన చెల్లిని గౌరవించకపోగా మానసికంగా హింసిస్తారా?జగన్‌కు చంద్రబాబు పిచ్చిపట్టుకుంది.. అందుకే భ్రమల్లో బతుకుతున్నారు. జగన్ మానసిక పరిస్థితిపై నాకు నిజంగానే ఆందోళన ఉంది. మాట మాట్లాడితే నేను, సునీత చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అని, ఆయన చెప్పినట్లు చేస్తున్నామని అంటున్నారు' అంటూ షర్మిల మండిపడ్డారు.

# చంద్రబాబు సుడిగాలి ప్రచారాలు

- **ఉండి, గన్నవరంలలో పర్యటన**
- **గన్నవరంలో వర్షాంలోనూ ప్రచారం**
- **సైకో జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపు**
- **ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటన**

**ఏలూరు/గన్నవరం, మే10(పీపుల్స్ మోటివేషన్):**



ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గర పడడంతో టిడిపి అధినేత చంద్రబాబు ప్రచారం ఉధృతం చేశారు. పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలతో ప్రచారం చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా దుర్మార్గమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసే బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రఘురామకృష్ణరాజును హింసించారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రాన్ని పాలించేది అహంకారి, దోపిడీదారు, సైకో. మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్. మద్యంతో వేల కోట్ల రూపాయలు దోచేశారు. సీఎంగా ఉన్నప్పుడు ఇసుకను ఉచితంగా ఇచ్చాను. ప్రజల భూములు కొట్టేయడానికి జగన్ సిద్ధమయ్యారు. మీ ఆస్తులపై కన్నేశారు. వారసత్వంగా వచ్చిన భూమిపై సైకో ఫొటో ఎందుకు. దీనికి మీరు అంగీకరిస్తారా? ఆమోదయోగ్యమేనా? భూమి మీది.. దానిపై పెత్తనం జలగ జగన్ మోహన్‌రెడ్డిది. అధికారంలోకి రాగానే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలిస్తాం. ఈ ఎన్నికల్లో ఫ్యానుకు, వైకాపాకు ఉరేయాలి. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయని జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు' అని చంద్రబాబు అన్నారు. పోలింగ్ రోజున వేసే ఓటుతో తాడేపల్లి ప్యాలెస్ బద్దలవ్వాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏలూరులో జరిగిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగిస్తూ... మీ భూమిపై జగన్ పెత్తనమేంటని నిలదీశారు. వైకాపా ప్రభుత్వ అవినీతి, దోపిడీకి ముగింపు పలకాలని కోరారు. ' రాష్ట్ర భవిష్యత్ మార్చుకునేందుకు ఇంకా 3 రోజులే ఉంది. అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. గెలుపే ధ్యేయంగా కూటమి కార్యకర్తలు పని చేయాలి. సైకోను సాగనంపడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రజల జీవితాలు మారాలన్నా, రైతులకు సాగు నీరు అందాలన్నా, గిట్టుబాటు ధర రావాలన్నా, పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా, రాష్ట్రం నుంచి 'జె బ్రాండ్'లు పూర్తిగా పోవాలన్నా, కరెంట్ ఛార్జీల మోత తప్పాలన్నా అందరూ ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి ' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాడేపల్లిలో పెద్ద సైకో.. గన్నవరంలో పిల్ల సైకో ఉన్నారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. కృష్ణా జిల్లా గన్నవరంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో వర్షంలో తడుస్తూనే చంద్రబాబు ప్రసంగించారు. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తామని హెచ్చరించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట.. 9 సార్లు ఎన్నికలు జరిగితే ఇండిపెండెంట్‌తో కలిపి 8 సార్లు తెదేపా విజయం సాధించిందన్నారు. అమెరికాలో పనిచేసిన వ్యక్తి యార్లగడ్డ వెంకట్రావు.. ప్రజలకు సేవ చేసేందుకే ఆయన గన్నవరం నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు. ఎంపీ అభ్యర్థి బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నవరత్నాల పేరుతో జగన్ మోసం చేశారు. ప్రజల ఆస్తులపై జగన్ ఫొటో ఎందుకు? కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తా. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తాం. వైకాపా రెండోసారి అధికారంలోకి వస్తే మీ భూమి మీది కాదు. భూములు అమ్మాలన్నా..కొన్నాలన్నా జగన్ అనుమతి తీసుకోవాల్సిందే. ఆస్తులు కొట్టేయడానికి కొత్త మార్గం ఎంచుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులను టైటిల్ రిజిస్ట్రేషన్‌కు పెట్టారా.. లేదా? మీ ఆస్తులకు భద్రత కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. వైకాపాకు ఓటేస్తే మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. ఫ్యాన్‌కు ఓటు వేస్తే.. మీ మెడకు ఉరే. ప్రభుత్వ ఉద్యోగులను వైకాపా వేధించింది. అందుకే ఉద్యోగుల్లో నూటికి 90మంది కూటమికి ఓటేశారు' అని చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తెదేపా, భాజపా, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలి రావడంతో గన్నవరం జనసంద్రంగా మారింది. తెలుగుదేశం కంచుకోట గన్నవరంలో వైసీపీ సైకోల ఆటలు ఇక సాగవని చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ తిరిగితే ప్రజల మెడకు ఉరేనని అన్నారు. ప్రజాగళం వేదికగా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. రేపు వైసీపీ అభ్యర్థులు పంచే డబ్బును ప్రజాచైతన్యంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిపాజిట్లు కూడా రాకుండా వైసీపీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఎగిరెగిరి పడుతున్న పిల్ల సైకో వంశీ తోక కత్తిరిస్తానని చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన దుర్మార్గుడు ఎమ్మెల్యే వంశీ అని మండిపడ్డారు. కూటమి శ్రేణుల స్ఫూర్తి చూసి వరుణదేవుడు సైతం చిన్నబోయాడని అన్నారు. గన్నవరంలో పడుతున్న వర్షం.. ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి శుభ సూచికమని అన్నారు. భారీ వర్షంలోనూ స్ఫూర్తి చాటిన గన్నవరం ప్రజాభిమానాన్ని గుండెల్లో పెట్టుకుంటానని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఓ పక్కన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభ కూడా జరుగుతోంది. దీంతో వర్షంలోనే ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు, ప్రజలు తడుస్తునే చంద్రబాబు ప్రచారం నిర్వహించారు. గన్నవరం మొత్తం టీడీపీ బ్యానర్లతో నిండిపోయింది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గన్నవరం ప్రజాగళం సభ ప్రజాభిమానం చాటింది. వర్షంలోనే తడుస్తూ సభకు కూటమి శ్రేణులు, మహిళలు భారీగా హాజరయ్యారు. ఆటోలు, వాహనాల్లోనే ఉండి కూటమి శ్రేణులు చంద్రబాబు ప్రసంగం వింటున్నారు. చుట్టూ ఉన్న ఇళ్లు, భవనాలు, దుకాణాల్లో నిల్చొని ప్రజాగళానికి గన్నవరం ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. గొడుగు పట్టినా వర్షం ధాటికి చంద్రబాబు తడిచిపోయారు. తడుస్తూనే చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు.

# నగరంలో దారుణ ఘటన

**ఉద్యోగానికి వచ్చిన యువతిపై అత్యాచారం**

**యువతి ఫిర్యాదుతో దుర్మార్గుడి అరెస్ట్**

**హైదరాబాద్, మే10(పీపుల్స్ మోటివేషన్):**

నగరంలో దారుణం చోటుచేసుకుంది. ఉద్యోగానికి వచ్చిన యువతిపై ఓ దుర్మార్గుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో యువతి ఫిర్యాదు మేరకు అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నగరంలో ఓ యువతి ఉద్యోగం కోసం వెళ్లి అత్యాచార యత్నానికి గురైంది. ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా యువతి ఇంటర్వ్యూ కోసం వెళ్లగా.. ఆ మేనేజర్ అఘాయిత్యానికి ప్రయత్నించాడు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లోని మధురా నగర్‌లో టెక్ ఫ్లో అనే సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం కోసం ఓ యువతి దరఖాస్తు చేసుకుంది. ఆ తర్వాత ఆ యువతికి కాల్ చేసి కంపెనీ యాజమాన్యం ఇంటర్వ్యూకి పిలిచింది. దీంతో ఆ యువతి మధురా నగర్ లోని ఆ కంపెనీకి ఇంటర్వ్యూ కోసం హాజరైంది. అనంతరం మేనేజర్ నవీన్ కుమార్ ఆమెను ఇంటర్వ్యూ తీసుకున్నాడు. మీరు ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారని.. కంపెనీ తరపున ఆఫీస్ సిమ్ కార్డ్ ఇస్తామని చెప్పాడు. తన వద్ద ప్రస్తుతం సిమ్ కార్డు లేదని.. రేపు ఇంటికి రావాలని మేనేజర్ చెప్పాడు. ఇలా మేనేజర్ ఇంటికి యువతి వెళ్లింది. ఆమె లోపలికి వెళ్లగానే తలుపు వేసి.. యువతిపై మేనేజర్ అత్యాచారానికి ప్రయత్నించినట్లుగా ఫిర్యాదులో పేర్కొంది. యువతి కేకలు వేయడంతో చంపుతానని బెదిరించాడని.. అక్కడి నుంచి తాను తప్పించుకున్నానని యువతి తెలిపింది. అలా మధురా నగర్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి.. మేనేజర్ నవీన్ కుమార్ పై ఫిర్యాదు చేసింది. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక

తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.





# పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ

జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ.2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళ్లు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అయితే ఈ అసలు కథలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లడానికి దర్శకుడు చాలా సమయమే తీసుకున్నాడు. ఒకరకంగా ప్రథమార్ధమంతా సాగతీత వ్యవహారమే. అడవిలో జరిగే ఓ హత్యతో సత్యదేవ్ పాత్రను పరిచయం చేస్తూ.. కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత భద్ర, శివ, కోటిల గతాన్ని చూపిస్తూ నెమ్మదిగా సినిమాని ముందుకు నడిపించాడు దర్శకుడు. వీళ్ల ముగ్గురి స్నేహం, మీనాతో శివ ప్రేమలో పడటం.. మొదట్లో వీళ్ల మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు.. ఆఖరికి వాళ్లంతా ఓ కుటుంబంలా కలిసిపోవడం.. అంతా రొటీన్ వ్యవహారంలా సాగుతుంది. ఈ మధ్యలో హీరోకి ఓ చిన్న లవ్‌ట్రాక్ తగిలించే ప్రయత్నం చేశారు దర్శకుడు. కానీ, అదీ ఏమాత్రం మెప్పించదు. విరామానికి ముందు భద్ర తన మిత్రులతో కలిసి గంజాయి స్మగ్లింగ్‌కు సిద్ధమవడం.. దాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోవడం.. అదే సమయంలో అనుకోకుండా ఓ హత్యాచారం కేసును తమపై వేసుకోవడంతో అసలు కథ మొదలవుతుంది. ఇక్కడి నుంచి ద్వితీయార్ధమంతా సీరియస్ టోన్‌లో సాగిపోతుంది. హత్యాచారానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ముగింపు ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాలు భావోద్వేగభరితంగా అనిపిస్తాయి.




# సుహాస్ కొత్త సినిమా..గొర్రె పురాణం

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నీస్ సాధిస్తుందో చూడాలి.




# తెలుగులో కన్నా మళయాలమే బెటర్

సంయుక్త మీనన్

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ ÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com